


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 1 ఫిబ్రవరి 2025 6 పేజీలు


### చేను మేసిన కంచెలా..

# ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీరు..

- ఇష్ట రాజ్యాంగ లబ్ధిదారుల ఎంపిక..
- కుటుంబ సభ్యులే లబ్ధిదారులా..
- డబుల్ బెడ్ రూం పొందిన వారికి ఇందిరమ్మ ఇళ్ళు..



**సూర్య- నవీపేట్:**

కంచె చేను మేసిన చందనముగా ఇందిరమ్మ కమిటీల తీరు. మొదటి విడతలో సొంత స్థలం ఉండి నిరుపేదలైన వారికి ఇళ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అతి పేదలు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్ల



లబ్ధిదారుల ఎంపిక పాదదర్శకంగా జరిగేలా ఆదర్శంగా నిలవాల్సిన వారు ఈ పథకం కింద అర్హత కలిగిన వారిని మాత్రమే ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించాల్సిన వారు అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రజా పాలన గ్రామసభలలో ప్రజల ఆగ్రహం మరువకముందే ఇందిరమ్మ కమిటీల అక్రమాలు బహిర్గతం అవుతున్నాయా అంటే నిజమనే అంటున్నారు నిజమైన అర్హులు. అర్హులను కాదని అనర్హులను ఎంపిక చేస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన ఇందిరమ్మ (మిగతా 2లో)

### నీళ్ల మీద రేవంత్ రెడ్డి

# ప్రభుత్వం నీచ రాజకీయం



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

- జలాలపై రాజకీయం చేయడం మానేసి ప్రభుత్వం వాస్తవాలు చెప్పాలి
- మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడింది
- కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలి
- సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారు
- నీళ్లు - నిజాలు రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నీళ్ల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విరుచుకుపడ్డారు. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ పై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేయడమే కాకుండా రైతులకు నీళ్లు ఇవ్వకుండా పొలాలను ఎండబెడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బురదరాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందని అన్నారు.

తెలంగాణ జలవనరులు, ప్రాజెక్టలపై "నీళ్లు - నిజాలు" అనే అంశంపై తెలంగాణ జాగృతి సంస్థ శుక్రవాం నాడు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మేధావులు, విశ్రాంత ఇంజనీర్లు పాల్గొన్నారు. అనంతరం పలు తీర్మానాలు ఆమోదించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ (మిగతా 2లో)

### వేసవిలో కూరగాయల సాగు



# రైతుకు లాభాలు

**సూర్య - మోపాల్**

ఆరోగ్యానికి, విటమిన్లు పోషకాలు, లవణాలు అందించడంలో కూరగాయలు ప్రధాన పాత్ర పోసిస్తున్నాయి రోజు వారి ఆహారంలో తగినంత



మొతాదులో కూరగా యలము, ఆకు కూరలను తీసుకోవడం చాలా అవసరం. వేసవిలో వుండే అధిక ఉష్ణగ్రత, తక్కువ తేమ వేసవిలో కూరగాయల సాగుకు అనుకూలం, రైతులు కూరగాయల సాగు చేస్తే తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు వచ్చే అవకాశం వుంది. కొన్ని ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటిస్తే వేసవిలో మంచి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చు, వేసవిలో అధిక ఉష్ణగ్రత వడగాల్పులు వల్ల మొక్క పెరుగుదల తక్కువగా ఉండి పూత, పిందె, తగ్గి దిగుబడి తగ్గుతుంది. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్తంగా వినియోగించుకోవాలి, ఎండ వేడి నుండి కాపాడుకోవాలి. దిగుబడులు సాధించే అవకాశం ఉంది. కూ రగాయాలు వాటిలో రకాలు ఎంచుకుని సాగు చేయడం చాలా అవసరం.

2లో


# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

- నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



## చేను మేసిన కంచులా..

# ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీరు..

(మొదటి పేజి తరువాయి)

కమిటీ సభ్యులు అర్హులు కాకపోయినప్పటికీ ఏకంగా కుటుంబ సభ్యులను అర్హులుగా ఎంపిక చేశారు. మండలంలోని చాలా గ్రామాలతో పాటు జన్నెపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలలో ఏకంగా కుటుంబ సభ్యుల పేర్లనే అర్హులుగా ప్రకటించుకున్నారు. ఒక్కో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వారి కుటుంబం నుంచి ముగ్గురు(తల్లి, వదిన, భార్య) పేర్లను అర్హుల జాబితాలో చేర్చడం పై ప్రజలు అసహ్యించుకుంటున్నారు. గత ప్రభుత్వ హయంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పొందిన వారి పేర్లు కూడా అర్హుల జాబితాలో ఉండడంపై అసలు ఇల్లు లేకుండా ఉన్న నిరుపేదలను ఎంపిక చేయకుండా ఒకసారి లబ్ధి పొందిన వారినే మళ్లీ ఎంపిక చేయడం ఏమిటని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకములో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయకుండా ఆర్థికంగా స్థిరపడిన వారి పేర్లు జాబితాలో చేర్చి నీరు కారుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నిజమైన అర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చి లబ్ధి చేకూరేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి పరిస్థితులు ప్రతికూలంగా మారవచ్చు.

**ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల సాయం...**

పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 చొప్పున 4 లక్షల 50 వేల ఇల్లు నిర్మించాలనే ఉద్దేశంతో ముందుగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రత్యేక అధికారి చైర్మన్ గా, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా, స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు ముగ్గురు స్థానికులు సభ్యులుగా ఉండాలని ముగ్గురు స్థానికుల్లో వెనుకబడిన తరగతులు నుంచి దళిత లేదా గిరిజన వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉండాలని స్పష్టం చేసింది.

**ఇళ్ల జాబితాను మరోసారి పరిశీలించాలి హౌసింగ్ కార్పొరేషన్..**

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను మరోసారి పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను హౌసింగ్ కార్పొరేషన్ ఆదేశించినట్లు తెలుస్తోంది. అనర్హుల పేర్లు తొలగించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను అందజేయాలని ఉద్దేశంతో మొదటీ విడతలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి రెండవ విడతలో స్థలము ఇల్లు రెండు లేనివారికి మూడవ విడతలు అద్దె, రేకుల, పెంకుటిల్లో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం..

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

: నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపును పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని, ఎవరికివారు తమవంతు బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని హితవు పలికారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాల వల్ల ఎదుటివారికి కూడా తీరని నష్టం వాటిల్లుతోందని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తుంచుకుని, తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. కుటుంబ సభ్యులందరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ చలానాలు విధించినా, ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, ప్రజల ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కోటేశ్వరరావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణలు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలకు దారితీసే పరిస్థుతుల గురించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో ఎం.వీ.ఐ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవి లో కూరగాయల సాగు

# రైతుకు లాభాలు.

సూర్య - మోపాల్

**అనుకూలమైన కూరగాయలు:**

వేసవిలో అన్ని రకాల కూరగాయలు సాగు చేయడం సాధ్యం కాదు. క్యారెట్, బిట్రూట్, చిక్కుడు, క్యాబేజి, క్యాలిఫ్లవర్, పాలకూర, వంటి కూరగాయలు వేసవిలో అనుకూలం కావు. అధిక ఉష్ణోగ్రత నమోదయే ప్రాంతాల్లో టమోటా, సాగుకు సాధ్యం కాదు, వేసవిలో పండించే కూరగాయలు. బెండ, వంగ,, బీర, సొర, కాకర పొట్లకాయ,

**ఆకుకూరలు :**

తోట కూర, మెంతికూర, గోంగూర,చుక్క కూర, పుదీనా, కోతి మీర, సాగుకు అనుకూలం.

**నాటే సమయం :**

ఎండలు ముదిరే వరకు ఉండ కుండా ముందు గానే నాటుకోవాలి. పిబ్రవరి నెల అకిరి వరకు కూరగాయలు నాటుకోవాలి.ఆకుకూరలు ఏప్రిల్ నెల వరకు నాటుకోవచ్చు. కూరగాయలు, ఆకుకూరలు,పండించి రైతులు లాభాలు పొందవచ్చు.

# ముత్యంపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేతకి కారకులపై చర్యలు తీసుకోండి

**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

సూర్య కామారెడ్డి



కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని చెందిన ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ ను ఈ నెల 29 వ తేది రాత్రి మూత్యంపేట మాజీ ఉపసర్పంచ్ శిరీష్ గౌడ్ మరియు అతని అనుచరులు %ణజవీ% తో ఉద్దేశ పూర్వకంగా గుద్దడం వల్ల ప్రహరి గోడ కూలిపోయిదని , వారిపై చర్యలు తీసుకోవాలని మత్యంపేట గ్రామ ప్రజలు ఈ రోజు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారికి కామారెడ్డి %మీూా% కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామస్తుల పిర్యాదు మేరకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జిల్లా %ూ% గారికి పోన్ చేసి ముత్యంపేట్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేతకు కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని %ూ%కి సూచించడం జరిగింది. నియోజకవర్గంలో ఎక్కడైనా, ఎవరైన ప్రభుత్వ ప్రభుత్వ ఆస్తుల విషయంలో కానీ, ప్రజల ఆస్తుల విషయంలో కానీ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలని సూచించారు. "వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారు.. కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోంది. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలి. సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్ లా పనిచేస్తున్నారు. కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి." అని వ్యాఖ్యానించారు. ఆంధ్ర కేడర్ లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్ ను ఇరిగేషన్ సలహదారు పదవి నుంచి తొలగించాలని, కృష్ణ ట్రైబ్యునల్ లో రాష్ట్రం తరపున బలంగా వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని, ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలతమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమని తెలిపారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని, కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తున్నదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని, కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని, కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని వివరించారు. మొత్తం కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా బిఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను పూర్తి చేశామని పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ కార్పోరేషన్ చైర్మన్ వీ ప్రకాశ్, సాగునీటి శాఖ మాజీ ఓఎస్డీ, విశ్రాంత ఇంజనీర్ శ్రీధర్ రావు దేశ్ పాండే, బీఆర్ఎస్ నాయకుడు పల్లె రవి కుమార్ గౌడ్, రిటైర్డ్ సీఈ ఖగేందర్, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం మాజీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, తెలంగాణ ఇంజనీర్స్ జేఏసీ కార్యదర్శి వెంకటేశం, అంతర్ రాష్ట్ర వ్యవహారాల మాజీ ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, ఫ్లోరోసిస్ విమోచన సమితి నాయకులు కంచుకట్ల శ్రీనివాస్, తెలంగాణ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు కామెర నవీన్ కుమార్, బీసీ సంఘం నాయకుడు బొల్ల శివశంకర్ , ఏల్చల దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు:**

మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరించాలి.. కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ -1 పూర్తి స్థాయిలో వినియోగం లోకి తేవాలిఇరిగేషన్ అడ్వైజర్ పోస్ట్ నుంచి ఆడిత్యనాథ్ దాస్ ను తొలగించాలిఏపీ అక్రమంగా నిర్మిస్తోన్న పోలవరం - బనకచర్ల (గోదావరి - కృష్ణా - పెన్నా లింక్) ప్రాజెక్టు పై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాయాలి.కృష్ణా ట్రిబ్యునల్ లో తెలంగాణ కు బేసిన్, క్యాచ్ మెంట్, కమాండ్ ఏరియా, డ్రాట్ పోన్ ఏరియా ప్రాతిపదికన 575 టీఎంసీల నికర జలాలు సాధించేలా సమర్థ వాదనలు వినిపించాలి.. ట్రిబ్యునల్ పై అల్ పార్టీ మీటింగ్ నిర్వహించాలి.పోలవరం నుంచి కృష్ణా డెల్టాకు మళ్లించే గోదావరి జలాలకు బదులుగా నాగార్జున సాగర్ కు ఎగువన 80 టీఎంసీల కృష్ణా నికర జలాల వినియోగానికి బచావత్ ట్రిబ్యునల్ పరమైన రక్షణలు ఉన్నాయి.. ఇందులో తెలంగాణ కు 45 టీఎంసీలు దక్కుతాయి. ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీలను మళ్లించాలని ఏపీ కొత్త ప్రాజెక్టు చేపట్టింది కాబట్టి మిగిలిన 120 టీఎంసీల్లోనూ తెలంగాణ కు 80 టీఎంసీల నికర జలాలు కేటాయించేలా .. వార్ధ బ్యారేజీ పనులు సత్వరమే చేపట్టి మంచిర్యాల, అసిఫాబాద్ జిల్లాలకు 2 లక్షల ఎకరాలకు నీలివ్వాలి.రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా ఆపేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలి పాలమూరు - రంగారెడ్డి, డిండి ఎత్తిపోతలు, ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేసి వాటికి నికర జలాలు సాధించేందుకు ట్రిబ్యునల్ దగ్గర సమర్థవంత మైన వాదనలు వినిపించాలి.సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్టుతో పాటు సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు సాధించాలి.

# రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

## - PDSU ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు డి. నిఖిల్

**సూర్య బాల్కొండ**


ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలంలో జరగబోయే పిడిఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరారు.బాల్కొండ మండలం కిసాన్ నగర్ ప్రభుత్వ పాఠశాల జడ్ పి ఎస్ హెచ్ లో పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఏరియా అధ్యక్షుడు డి.నిఖిల్, ఉపాధ్యక్షుడు వినోద్ మాటాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్ల రూపాయల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడంతో లక్షలాదిమంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, యుజిసి అధికారులు



రాష్ట్ర యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించకుండా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదన భర్తీ చేయాలని, పీహెచ్డీ అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులందరికీ ఫెలోషిప్ ఇవ్వాలని, హాస్టల్స్‌లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ ప్రారంభిస్తారని," మతోన్మాద ఫాసిజం-విద్యార్థులపై దాని ప్రభావం" అనే అంశాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధిస్తారని, "జాతీయ ఉద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే అంశాన్ని పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఏరియా నాయకులు బీరుగొండ, సంధ్య, సుజాత, లహరి, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమే

**సూర్య రెంజల్**



ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందడం సర్వసాధారణమైన అని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్‌లు అన్నారు. రెంజల్ మండలంలోని బోర్గం ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బోడ నర్సింహా రెడ్డి పదవి విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్య భారతి అధ్యక్షతన నిర్వహించారు. పదవి విరమణ పొందుతున్న నరసింహారెడ్డి దంపతులకు పూలమాల శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానం చేపట్టారు. ఉపాధ్యాయులు ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందటం సర్వసాధారణమైన అన్ని, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అవరోధించేలా విద్య బోధన చేసిన ఘనత నరసింహారెడ్డి అన్నారు. మండలంలో ఉపాధ్యాయ వృత్తి తో పాటు పిఆర్టియులో అధ్యక్ష ఇతర పదవులు పొంది ఉపాధ్యాయులకు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు శంకర్, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధనుంజయ్, నాయకులు సాయ రెడ్డి, సంతోష్, నరసయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తాహెర్, కృష్ణ, శంకర్, శ్రీరామ్, శ్రీనివాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ తహసీల్దార్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన చిలుకల కృష్ణను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం బదిలీపై వెళ్లిన తహసీల్దార్ సత్యనారాయణ ఆర్మూర్ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. మోర్తాడ్ తహసిల్దార్ తో పాటు డిప్యూటీ తహసీల్దార్ సుజాత కూడా బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన తహసిల్దార్ తో పాటు డిప్యూటీ తహసిల్దార్‌కు వీడ్కోలు పలుకుతూ నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్‌కు కార్యాలయం సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి, పూలగుచ్చంతో సత్కరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన రోజే ఇంత అభిమానం చూపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనునిత్యం మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నా వంతుగా కృషి చేస్తానన్నారు. కార్యాలయంలో అందుబాటులో ఉంటూ వివిధ సమస్యలపై వచ్చే బాధితుల సమస్యలకు సాధ్యమైనంతవరకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, గిర్మాజీ గోపి, మాజీ ఎంపీపీ గిర్మాజి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వీడిసి అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ది రామేశ్వర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్ ను, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శుక్రవారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి బాలమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. గుండె నిబ్బరంతో ఉండాలని ఆయనకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట గ్రామ మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్ది స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుర్రి గోపాల్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన గోపు గంగాధర్

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా గోపు గంగాధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సిడిఏంఏ కార్యాలయం నుండి భీమ్‌గల్‌కు బదిలీపై వచ్చారు.ఇదివరకు కమిషనర్‌గా పనిచేసిన వై.రామకృష్ణ వరంగల్‌కు బదిలీ అయ్యారు.నూతన కమిషనర్‌గా బాధ్యతులు చేపట్టిన గోపు గంగాధర్ పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజల గుండెల్లో కొలువుదీరిన వ్యక్తి గద్దర్

**- ఎమ్మెస్ఎఫ్ శ్రీకాంత్ మాదిగ**

**సూర్య,కామారెడ్డి**



గద్దర్ ప్రజల గుండెల్లో కొలువుదీరి దళిత జాతికే కాకుండా ప్రజలందరికి ఉద్యమస్ఫూర్తి నింపిన ప్రజా యుద్ధనౌక అని శ్రీకాంత్ మాదిగ అన్నారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి పీడిత వర్గాల సమాజానికి ఒక పెద్దదిక్కుగా దళిత సమాజానికి ఏ వైపు నుంచి ప్రమాదం వచ్చిన దానిని ఎదిరించి రాజీలేని పోరాటాన్ని కొనసాగించారని కొనియాడారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని తాను ఎప్పుడు కుల ఉద్యమంగా చూడలేదని పేర్కొన్నారు.కుల సృహ ఉద్యమంగా చూసానని ఏబిసిడిలో భాగంగా మేమెంతో మాకు అంత అనేది కుల సృహ ఉద్యమమని నేను 23 ఏళ్ల నుంచి కారంచేడు ఏబిసిడి కరపత్రాన్ని గుండెకు హద్దుకొని నేను మాలను అయినప్పటికీ సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు ఎప్పటికీ అండగా ఉంటానని తెలిపారు. చివరగా ఎమ్మార్పీఎస్ అనేది రానున్న కాలంలో భారత దేశంలో ఇంకా సామాజిక న్యాయం కోసం మహత్తరమైన విప్లవ ఉద్యమంగా కాబోతుందని జోష్యం చెప్పారు.

## ఆత్మకూరులో పౌర హక్కుల దినోత్సవం

**సూర్య నాగిరెడ్డి పేట్**



ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఒక్కో నేలలో ఒక్కో గ్రామంలో నిర్వహిస్తున్నట్లు నాగిరెడ్డి పేట్ మండల గిర్దావర్ మొహమ్మద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంను రెవెన్యూ, పోలీసు డిపార్ట్మెంట్ల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా గిర్దావర్ మొహమ్మద్ మాట్లాడుతూ.. గ్రామంలో కుల బహిష్కరణలు కానీ అంటరానివారు అని గాని ఎవరైనా దూషించిన వారి పైన చర్యలు ఉంటాయని గుళ్ళు గోపరాలకు ఎస్సీ ఎస్టీ వాళ్ళని రానీయకుండా మిమ్మల్ని అంటరానివారీగా చూడడం ఇలాంటివి జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలంతా సమానమేనని పౌర హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఇతరుల నుండి ఎస్సీ ఎస్టీల హక్కులకు భంగం కలిగించిన, కుల వివక్ష చూయించిన తక్షణమే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు చైర్మెన్‌గా పల్లెగంగారెడ్డి

**సూర్య - మోపాల్**



పసుపు బోర్డు చేర్మెన్‌గా పల్లెగంగారెడ్డి బాధ్యతలు స్వీకరించరు. ఢిల్లీలోని తన కార్యాలయములో శుక్రవారం ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో అయన ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్బంగా బీజేపీ నాయకులు పల్లెగంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## నీతిమాలిన రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్**


**సూర్య, లింగంపేట్**



నీతిమాలిన రాజకీ యాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని లింగం పేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన గ్రామ సభలో సంక్షేమ కార్యక్రమాలపై ప్రశ్నించిన బిఆరెస్ కార్యకర్తలను కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి,బెదిరించడం సరికాదన్నారు.అలాగే సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులకు బెదిరిస్తున్నారని ఇది మంచిపద్ధతి కాదని తెలిపారు. రాజకీయాలు చేయాలి కానీ దిగజారిన రాజకీయాలు మానుకోవాలని సూచించారు.ప్రశ్నించిన బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు.ఎన్నో అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు వాటిని అమలు చేయాలి ప్రశ్నిస్తున్న నాయకులపై నేతలపై బెదిరింపులకు,అక్రమ కేసులకు పాల్పడుతున్నారని ఇక నుండి అలా చేస్తే ఎంత మాత్రం సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ప్రథమ చికిత్సలయం సీజ్

**సూర్య మాక్లూర్**




మహాలక్ష్మి ప్రథమ చికిత్స కేంద్రాన్ని శుక్రవారం నిజామాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంజన సీజ్ చేశారు.మండలంలోని కల్లేడ గ్రామ యువతి అయేషా మృతికి చికిత్స చేసిన ఆర్ఎంపి సునీల్ వర్మ యొక్క ప్రథమ చికిత్స కేంద్రాన్ని తాత్కాలికంగా సీజ్ చేయడం జరి గింది.ఈ సందర్బంగా మృతి చెందిన అయేషా ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాల్,జేమ్స్,ప్రవీణ్ రెడ్డీ, ప్రసాద్, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జే సి బి పట్టివేత

**సూర్య మాక్లూర్**

మండలంలోని మదన్ పల్లి గ్రామంలో అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న పక్క సమాచారం మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ మొరం మాఫియాపై దాడి చేసి జేసిబిని పట్టుకొని స్థానిక ఠాణాలో అప్పగించినట్లు తెలిపారు.

# జక్రాన్ పల్లి పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

## - సుద్దపల్లి రెసిడెన్షియల్ స్కూల్, సుద్దులం జెడ్పీ హైస్కూల్ సందర్శన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం ఆయన జక్రాన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. పీ హెచ్ సిలోని ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, టీకాలు ఇచ్చే గది, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, అందుబాటులో లేని వారి గురించి ఆరా తీశారు. వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందు తున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరికరాలను పరిశీలించి, సీబీపీ మెషిన్ వినియోగంలో ఉందా అని సిబ్బందిని ఆరా తీశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాలం చెల్లిన ఔషధాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాటి స్థానంలో కొత్త స్టాక్ ను వినియోగించాలని కలెక్టర్ సూచించారు.



**ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

అనంతరం కలెక్టర్ డిచ్పల్లి మండలం సుద్దపల్లి లోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, సుద్దులంలోని జెడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. సుద్దపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో కిచెన్, డార్మెటరీ, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు, సరుకుల స్టాక్ ను పరిశీలిం చారు. కూరగాయలు సక్రమంగా భద్రపర్చక పోవడాన్ని గమనించిన కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. సుద్దులం జెడ్పీ హైస్కూల్ లో తాగునీటి వసతి, కిచెన్ షెడ్ టాయిలెట్స్, క్రీడా మైదానం తదితర వాటిని పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందాయా? అని అడిగి తెలుసుకున్నారు. పాటశాల ఆవరణలో ఇంకుడు గుంతలు అసంపూర్తిగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ కు వెళ్లి విద్యార్థినీ విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. గతేడాది టెన్త్ లో వచ్చిన ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది నూటికి నూరు శాతం రిజల్ట్ సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# కిక్ బక్సింగ్ ఛాంపియన్షిప్లో గోల్డ్ మెడల్ సాధించిన చిట్టాపూర్ యువతీ

**సూర్య బాల్కొండ**



తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఒద్ది రాఘవి గోల్డ్ మెడల్ సాధించింది. వివరాల్లోకి వెళితే జనవరి 27 నాడు బుధవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ నిర్వహించారు. అందులో వివిధ రాష్ట్రాల నుంచి కిక్ బాక్సింగ్ ప్లేయర్స్ రావడం జరిగింది. అందులో చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఒద్ది రాఘవి తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఒద్ది రాఘవి కి ప్రత్యేక శిక్షణ ఇప్పించిన వాళ్ల నాన్న ఒద్ది రఘువీర్ కు మరియు పిటి శ్రీనివాస్ కు చిట్టాపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**సూర్య- బిక్కనూర్**



రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో సమా వేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, మిషన్ భగీరథ అధికా రులకు వేసవిలో తాగునీటి విషయంపై అవగాహన కల్పించారు. గ్రామా లలో ఉన్న చేతిపంపులను మరమ్మత్తులు చేయాలని, నీటి వృధాను అరిక ట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఏపీవో రాధిక, మండలంలోని అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులు సిబ్బందిపాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**




ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవ ర్గాన్ని శుక్రవారం సంఘ కార్యాల యంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షు డిగా పురం రాజమౌళి, ప్రధాన కార్యదర్శిగా చల్ల లక్ష్మణ్, కోశాధికారిగా కోడిపాక వెంకటేశం ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పురం రాజమౌళి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, అలాగే నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఆర్యవైశ్య సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 లో భాగంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అనంతరం ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామ్ వెంకటేష్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధిరాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, నాయకులు కిరణ్, ఎల్లం,గణేష్,స్వామి,బాబు, ప్రేమ్,మధు,చందు గ్రామ యూత్ కాంగ్రెస్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



# లాభాల దిగుబడి కోసం జాగ్రత్త తప్పనిసరి

**సూర్య బాల్కొండ**



ఆయిల్ పామ్ తోటల నుండి మంచి దిగుబడి సాధించి అధిక లాభాలు పొందాలంటే రైతులు తప్పకుండా పంట నిర్వహణ లో జాగ్రత్తలు తీసుకో వాలని డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. బాల్కొండ మండలం లోని జాలల్ పూర్ గ్రామంలో ఉద్యాన శాఖ మరియు ప్రీ యునిక్ ఆయిల్ కంపెనీ వారు సంయుక్తంగా ఆయిల్ పామ్ వేసుకున్నా రైతులకి పంట నిర్వహణ పైన శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి వినాయక్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ తోట వేసుకున్నా రైతులు అధిక లాభాలు పొందాలంటే తప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అందులో ప్రధానంగా ప్రతి మూడు నెలలకొకసారి సిఫార్సు చేసిన మోతాదులో మొక్కలకు ఎరువులు వేయాలని, అలాగే అంతర పంట వేసుకున్నా రైతులు ముఖ్యంగా ఆయిల్ పామ్ మొక్క మొదల వరకు దున్నాకూడదు అని అలా చేయడం వల్ల మొక్క యొక్క వేరు వ్యవస్థ దెబ్బ తిని దీర్ఘ కాలం లో పంట దిగుబడి మీద నష్టం చూపిస్తుందని తెలిపారు, అంతర పంట వేసుకుంటున్న రైతులు మొక్క అడుగు భాగాన ఆకులు తీసివేస్తున్నారని అలా చేయడం సరికాదని అన్నారు. వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకోని వేడి నుండి మొక్కలను కాపాడుకోవడానికి రైతులు ఫిబ్రవరి రెండో వారం నుండి తొలకరి జల్లు వచ్చేవరకు క్రమం తప్పకుండా మొక్క వేరు వ్యవస్థ దగ్గర తడి ఉండేలా నీరు అందించాలని తెలిపారు. ఈ శిక్షణ సదస్సులో ఆయిల్ పామ్ కంపెనీ క్లస్టర్ ప్రతినిధి తరుణ్, కోరమాండల్ కంపెనీ అగ్రోనామిస్టు పాపి రెడ్డి, వంశీ, మెరాజ్ రైతులు గడ్డం రాజేందర్, గడ్డం గంగారెడ్డి, గుండెటి గంగారెడ్డి, సరికెల గంగారాం, గంగన్న, పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి

**సూర్య- బిక్కనూర్**



పెంపుడు జంతువుల పట్ల యజ మానులు జాగ్రత్తలు పాటించాలని, వాటికి సరైన సమయంలో టీకాలు వేయించాలని మండల పశువైద్యా ధికారి డాక్టర్ దేవేందర్ చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఇండ్లలో పెంచే కుక్కలకు రాబిస్ వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జంతువుల పట్ల స్నేహభావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, పశు వైద్య సిబ్బంది రాజు, మంజుల, సిద్దు, మహేష్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీ కేర్ ఫుల్

## - రవాణ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి ప్రతినిధి,**



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రహదారి మాసోత్సవాల అవగహన సదస్సులు దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని. జిల్లాలోని గౌరవ ఎంపీ, ఎమ్మెల్యే ల తో మొదలుకొని గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో..గౌరవ కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ నుంచి మొదలుకొని అందరి ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యతో.. విద్యార్థులనుంచి మొదులుకొని హెవీ వెహికల్ డ్రైవర్స్ వరకు.. ఆర్టీసీ డ్రైవర్స్ మొదలుకొని ఆటో డ్రైవర్స్ వరకు.. అన్ని వర్గాలవారిని కలుపుకొని అందరికి చైతన్యం కలిగించేలా అవగాహనా కార్యక్రమలు నిర్వహించండం జరిగిందని అన్నారు... రహదారి భద్రత ముగింపు సమావేశంలో జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి ఆర్. టి. ఏ. కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలను, క్విజ్, డిబేట్,ముగ్గుల పోటీ విజేతలను, రోడ్ భద్రత మాసోత్సవలలో అత్యుతమ ప్రదర్శన చేసిన పోలీస్ కళాబృంద సభ్యులను మరియు రవాణా శాఖ సిబ్బందిని ప్రశంసాపత్రాలు, హెల్మెట్ ద్వారా సత్కరించారు. మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ ప్రసంగిస్తు రహదారి భద్రత ముగింపు సమావేశాలు సజావుగా జరగటానికి సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృత్లతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఏ ఎం వి ఐ లు అఫ్రోజుద్దీన్, నాగలక్ష్మి,శంకర్, ఎండి ఇర్షాద్ అలీ, కృష్ణ తేజ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

## - ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి

**సూర్య- నవీపేట్**



వచ్చే మార్చిలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల బాలురు ఉన్నత పాఠశాల, నాగేపూర్ ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన రికార్డులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. వచ్చే మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు వెనుకబడి ఉన్న సబ్జెక్టు పై ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళిక బద్ధంగా చదివించాలని సూచించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపి నాణ్యమైన విద్యను అందించి పరీక్షలకు సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి వినతి పత్రం

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటా రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యే ఎన్నికైన కేసిఆర్ అసెంబ్లీకి రావాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇటివలే బీఆర్ఎస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించడం చూసి మండలంలోని ప్రజలందరూ నవ్వుకుంటున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ అనేక హామీలు ఇచ్చి దళితులను,గి రిజనులను, బడుగు బలహీన వర్గాలను అనేక రకాలుగా మోసం చేసి ఆస్తులు కూడా పెట్టుకున్నారని ఆరోపించారు. స్కీంల కింద మంజూరైన ట్రాక్టర్లను,కోత మిషన్లు, దళిత బంధు,బీసీ బంధు అర్హులకు అందకుండా భీమ్‌గల్ బీఆర్ఎస్ నాయకులు పంచుకున్న విషయాన్ని మండల ప్రజలు ఇంకా మర్చిపోలేరని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కుల సంఘ భవన నిర్మాణాల కొరకు దొంగ ప్రొసీడింగులు ఇచ్చి కుల సంఘాలను ప్రజలను మోసం చేసిన ఘనత



బీఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో గుడి నిర్మాణం కొరకు కాంట్రిబ్యూషన్ కట్టించుకొని ఇప్పటికీ మంజూరు చేయించలేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చిత్తశుద్ధితో వాటికి బిల్లులు ఇప్పిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కులను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులను గత మూడు నెలల నుండి ఎమ్మెల్యే వేముల లబ్ధిదారులకు పంచకుండా తప్పించుకొని తిరుగుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హాయంలో సీఎంఆర్ఎఫ్ కింద 800 కోట్లు మంజూరు చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలోనే 830 కోట్లు మంజూరు చేసిందన్నారు. గతంలో మండల కేంద్రానికి 400 కోట్లతో రోడ్లు,డిగ్రీ కాలేజ్ మంజూరు చేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ దేనాని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో డిగ్రీ కాలేజ్ కు సోంత భవనం,కాలేజీ ముందల రోడ్డు పోయించలేని దద్దమ్మలు బీఆర్ఎస్ నాయకులు అని తెలిపారు. భీమ్‌గల్ మున్సిపల్ అభివృద్ధి కొరకు 11 కోట్ల 50 లక్షలు కార్పొరేషన్ కింద ముత్యాల సునీల్ కుమార్ మంజూరు చేయించారని తెలిపారు. మీ రాక్షస పాలన వద్దని ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. ఇకనైనా దొంగ ధర్నాలు,దొంగ దీక్షలు చేయడం మానేసి రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతు పలికినట్టయితే రాబోయే రోజుల్లోనైనా ప్రజలకు మీపై విశ్వాసం అనేది కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,యువజన జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, ముచ్కూర్ సొసైటీ చైర్మన్ దేవేందర్,మండల యువజన అధ్యక్షుడు అవినాష్,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ దొనకంటి రాజేష్,నాయకులు మూడేళ్ల అశోక్, సిహెచ్ గంగాధర్,ఏషాల కృష్ణ,వల్లి,రహిమాన్, తోట శివక్రాంతి,సు ంష్,జాన్సన్,సాగర్,నవీద్,జిశాన్,కలీం,మీరాజ్,శ్రీను,నవీన్,సంతోష్,జనార్ధన్,రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ కార్మికుల వేతనాల కొరకై వినతి పత్రం

**సూర్య ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ అనుబంధ సంస్థ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలరాజ్, దశరత్ ల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రవీంద్ర మోహన్ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు అనంతరం వారు మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా గణేష్ ఏజెన్సీ సుమారు నాలుగు , ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని వినతిపత్రం అందించారు అనంతరం కామారెడ్డి జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు పి బాలరాజ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్. దశరథ్ మాట్లాడుతూ గత నాలుగైదు నెలలుగా శ్రీ గణేష్ ఏజెన్సీ వారు ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కిరాయి ఇల్లు ఉన్నటువంటి కార్మికులు అద్దె చెల్లించలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక నిత్యవసర సరుకులు కొనలేక ఇల్లు గడవలేని పరిస్థితులలో ఉన్నారని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆసుపత్రి కార్మికులకు వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని పకడ్బందీ అమలు చేయాలని ,బకాయి ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలిపారు

## శ్రీనిధి రుణాలను పారదర్శకంగా పాస్ మిషన్ ద్వారా వసూలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**



స్త్రీ నిధి ఋణాలు పారదర్శకంగా పాస్ మిషన్స్ ద్వారా తిరిగి వసూళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పాస్ మిషన్స్ లను స్లం ( ఏరియా లెవెల్ ఫెడరేషన్) సమైఖ్య ప్రతినిధులకు కలెక్టర్ అందజేశారు. రాష్ట్రం లోని మొదటి సారిగా స్లం సమైఖ్య ప్రతినిధులకు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్త్రీ నిధికి సంబంధించిన ఋణాలు సులభంగా, పారదర్శకంగా, బ్యాంకులకు వెళ్ళనవసరం లేకుండా పాస్ యంత్రాల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాస్ మేషిన్స్ ద్వారా ఋణాలు వంద శాతం సకాలంలో చెల్లించాలని సమైఖ్య ప్రతినీధులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ 76వ జయంతి వేడుకలు

**సూర్య మోర్తాడ్**

తెలంగాణ జానపద గాయకుడు గద్దర్ 76వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా గాయకుడు గద్దర్ ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రజా గాయకుడు గద్దర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని, అతని అడుగుజాడల్లోనే ముందుకు కొనసాగుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సంఘం అధ్యక్షులు రాజారాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ గాయకుడిగా వెలుగొందాడని అన్నారు. కారంచేడు ఊచకోత తర్వాత జరిగిన పరిణామాలలో చురుగ్గా పాల్గొని పూర్తి మద్దతు తెలిపారన్నారు. గద్దర్ ఒక అంకితమైన విప్లవకారుడుగా అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గొప్పదని తెలిపారు. గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు అన్నారు. గద్దర్ అనేది ఆయన రంగస్థలం పేరు, దాని ద్వారానే ప్రజాధరణ పొందారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, కొమిరె రమేష్, దంతే సంజయ్, మోత్కు ముతేన్న, బాబురావు, మామిడి గంగాధర్, గౌతమ్ లు పాల్గొన్నారు.



**ట్రస్మా బలపరిచిన అభ్యర్థి యాదగిరి శేఖర్ రావునే గెలిపెంచికుందమని**

## నిజామాబాద్ జిల్లా ట్రస్మా సంఘం ఏకగ్రీవ తీర్మానం

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ట్రస్మా నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా నిజామాబాద్ జిల్లా ట్రస్మా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించ ుకున్నరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ ట్రస్మా సంఘం స్థాపించిన నుండి ఇప్పటివరకు తన భుజస్కందాలపై ట్రస్మా సంఘాన్ని నడిపిస్తున్న మహెూన్నత వ్యక్తి యాదగిరి శేఖర్ రావు అని సంఘ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి స్వయంగా తాను వెళ్లి పరిష్కరించాడని సంఘమే మన బలం సంఘమే మన జీవనం అనే నినాదంతో ముందుకు నడుస్తున్న ఏకైక వ్యక్తి అని ఆయన కొనియాడారు ఇన్ని చేసిన యాదగిరి శేఖర్ రావుని కచ్చితంగా శాసనమండలికి ప్రశ్నించే గొంతుకను పంపించుకుందామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి యాదగిరి రాష్ట్ర ట్రస్మా అద్యక్షులు, జయసింహ గౌడ్ రాష్ట్ర ట్రెజరీ, మామిడాల మోహన్ స్టేట్ అడ్వైజర్, ధర్మరాజు అర్బన్ ప్రెసిడెంట్, ఎం శ్రీనివాస్ అర్బన్ జనరల్ సెక్రటరీ,ఆర్ జనార్దన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , రమణ రావు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ నిత్యానంద, డిస్టిక్ ప్రెసిడెంట్ అరుణ్, డిస్టిక్ జనరల్ సెక్రెటరీ, డి.మధు డిస్టిక్ ట్రెజరరీ, పి.నరసింహారావు డిస్టిక్ అసోసియేట్ ప్రెసిడెంట్ ,నాగరాజు గారు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, శివరామకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డానియల్ రాజ్, ట్రస్మా నిజామాబాద్ జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిరామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న యోగా గురువు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశిగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయాన్ని శుక్రవారం ప్రఖ్యాత యోగా గురువు రాందేవ్ బాబా శిష్యుడు స్వామి పరమర్ధదేవ్ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి స్వామివారి మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, నాయకులు తాటిపాముల లింబాద్రి, సిద్ధి రాములు, ఆలయ కార్యనిర్వాహణాధికారి పద్మ శ్రీధర్, ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, రాజు పంతులు తదితరులు ఉన్నారు.

## కామ్రేడ్ కిరణ్ కుమార్ వర్ధంతి సందర్భంగా కబడ్డీ పోటీలు

**సూర్య - నవీపేట్**



కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ 34 వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నవోదయ కళాశాలలో శుక్రవారం కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నరేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రగతిశీల భావాలతో యువత ముందుకు వెళ్లాలని అన్నారు. సమాజంలో గుట్కా, గంజాయి, మాదకద్రవ్యాలు, తాగుడు లాంటి బానిస అలవాట్లు చేసుకోకుండా చైతన్యవంతమైన ఆలోచనలతో ముందుకు సాగాలని కోరారు. కులము, మతము, వర్గ బేధాలు లేకుండా యువతను ప్రగతిశీల ఆలోచనల వైపు నడిపించిన యువ నాయకుడు వేములపల్లి కిరణ్ కుమార్ అని అన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం యువతను ఐక్యం చేసేందుకే క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి డి రాజేశ్వర్, పాఠశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రఘురాం, పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, సుధాకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య నేటి దినపత్రిక డైరీని ఆవిష్కరించిన రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

**సూర్య,కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సూర్య నేటి దినపత్రిక డైరీని ఆవిష్కరించారు. కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో గత నెల రోజులగా జాతీయ రోడ్డు భద్రత మహెూత్సవాలు ఘనంగా నిర్వహించి ఆఖరి రోజైన శుక్రవారం రోజున జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మహెూత్సవాల ముగింపు సమావేశం రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పలు అధికారులకు సన్మానం చేశారు. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క జర్నలిస్టులు హెల్మెట్ పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని ఆయన సూచించారు. ఎప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులు వారి పరిస్థితి దీన స్థితిలో ఉన్నప్పటికీ వారు ద్విచక్ర వాహనాలతో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రతి జర్నలిస్టు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రయాణించాలని పేర్కొన్నారు.

# రైతులు సౌర శక్తితో ఆర్థికంగా ఎదగవచ్చు

## - ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి**

రైతులు ఆర్థికంగా పరిపుష్టం కావడానికి తమ బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని ఎస్ ఈ శ్రావణ్ కుమార్ , స్పష్టం చేసారు . టిజి రెడ్కో రైతులు, అర్హతగల లబ్దిదారుల నుండి సోలార్ ప్లాంట్ పెట్టుకోవడానికి , వాళ్ళ పేర్లు పొందుపరచడానికి ఆసక్తి వ్యక్తి కరణ అనీ పిలుస్తున్నామని అన్నారు. 4000 %వీఔ% సోలార్ ప్లాంట్లు రైతుల బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చన్నారు . సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఈ క్రింద జాబితా పొందుపరచబడినది . రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు , రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలు , పంచాయితీలు , గ్రామా సంస్థలు , మండల సమాఖ్యలు , డెవలపర్స్ (రైతుల భూమి లీజు ఒప్పందం ద్వారా). 33/11 కెవి సబ్ స్టేషన్ కి దగ్గర భూములు ఉండటం వలన తరలించే లైన్ ఖర్చులు తక్కువ అవుతాయని అన్నారు . 500 %ఖఔ% నుండి 2 %వీఔ% వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని , ఒక మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోవడానికి 3.5 నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుంది అని తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టి.జి.ఇ.ఆర్.సి) నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ఉత్పత్తి చేయబడిన విద్యుత్తును కొనుగోలు చేస్తుందని అన్నారు . బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములను ఆదాయ వనరులుగా మార్చుకొని, 25 సంవత్సరముల పాటు రైతులు నిలకడైన ఆదాయము పొందుతారని తెలిపారు . రైతులు ఈ



అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలని , తమ బంజరు భూములు , వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల ద్వారా స్థిరమైన ఆదాయ వనరులుగా మార్చుకొని ఆర్థికంగా పరిపుష్టం కావడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పిలుపు నిచ్చారు . మరిన్ని వివరాల కోసం మరియు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి www.tgred-co.telangana.gov.in. వెబ్ సైట్ లో లాగిన్ కావాలని కోరారు . దరఖాస్తు చేసుకోవడానికి 22nd February2025 చివరి తేదీ అని వివరించారు . టిజిరెడ్కో డిజియం: 6304903933, జియం 9000550974 నంబర్లలో సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని కోరారు .





## జాతీయవాదమే మాకు ప్రాణప్రదం...

### - బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూలు జగన్..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

వార్షిక క్యాలెండర్లో వార్షిక ప్రగతి ప్రణాళికలు ఉంటేనే వాటికి సార్థికత లభిస్తుందని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. న్యాయవాద పరిషత్ రాష్ట్ర కమిటీ రూపొందించిన 2025 వార్షిక క్యాలెండర్ ను జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నరేందర్ రెడ్డి, సభ్యులు దయావార్ నగేష్ ,బిట్ల రవి,బండారి కృష్ణనంద్, కిరణ్ కుమార్, భాను చందర్,స్నేహ, లిల్లీ ,నరేష్ కుమార్ లతో కలిసి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. న్యాయవాద పరిషత్ జాతీయవాద దృక్పథంతో కార్యక్రమాలు నిర్వహిస్తుంద ఆయన తెలిపారు.ఒకే దేశం,ఒకే ప్రజా అనే సిద్ధాంతం ప్రతిప్రాధికన పని సంస్కృతిని పరిషత్ లక్ష్యంగా కలిగి ఉన్నదని జగన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శి వసంత్ రావు న్యాయవాదులు ఆశా నారాయణ, శరత్ చంద్ర, రణదీశ్,శ్రీహరి ఆచార్య, వేణు,మానిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యహ్నాభోజనాన్ని పరిశీలించిన ఆర్డీవో మన్నె ప్రభాకర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లో మధ్యాహ్నం భోజనం వికటించటం వల్ల ప్రధానోపాధ్యాడిని సస్పెండ్ చేసిన విషయం విధితమే అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆర్డీవో ప్రభాకర్ ఆదేశించారు. శుక్రవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆర్డీవో మన్నె ప్రభాకర్ తో డిప్యూటీ తాసిల్దార్ చరణ్ సింగ్ తో కలిసి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటశాలలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వంట సామాగ్రి ఎప్పటికప్పుడు తెచ్చుకోవాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. పాఠశాలలో మరోసారి మధ్యాహ్న భోజనం వికటించకుండా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే మధ్యాహ్న భోజన నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన వ డిప్యూటీ తహశీల్దార్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## పోల్కంపేటలో బోరు బావిని తవ్వించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి శుక్రవారం బోరు బావిని తవ్వించినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాలి అజయ్ గౌడ్ తెలిపారు గ్రామం లోని హరిజన వాడకు నీటి ఎద్దడి ఉందని విషయాన్ని ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ దృష్టికి తీసుక పోవడంతో స్పందించిన ఎమ్మెల్యే బోరు మంజూరు చేయడంతో గ్రామంలో బోరుబావి తవ్వించినట్లు ఆయన తెలిపారు.బోరుబావిలో పుష్కలంగా నీళ్లు పడడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయ కులు మణిగిరి నాగరాజు,తలారి సాయిబాబా ,చిలమ తుల సతీష్, మాసుల కృష్ణమూర్తి,బండారి సంజీవరెడ్డి,తలారి శ్రీనివాస్, దాసరి శ్రీను,బాసు మోహన్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఘనంగా ఆత్మ దినోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కన్యకాపరమేశ్వరి ఆత్మ దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు.. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా గారు మాట్లాడుతూ కామారెడ్డి ప్రతి సంవత్సరం ఈ ఆత్మ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని అందులో భాగంగానే ఈసారి కూడా ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు గల్లీ సంఘ పీఎస్టీలు మరియు ఆర్యవైశ్య నాయకులు పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ గారు నూతన అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా గరిపెల్లి శ్రీధర్ కూర శ్రీనివాస్ మరియు యువజన సంఘం అధ్యక్షుడు వలిబిశెట్టి భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వలిబిశెట్టి లక్ష్మీరాజ్యం దోమకొండ శ్రీనివాస్ మరియు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహం

### - జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల

**సూర్య,కామారెడ్డి**

అర్హులైన దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు ఎకనామికల్ రిహాబిలేషన్స్ స్కీమ్ కోసం దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల తెలిపారు.ఆమె శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ తరపున దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా 50 వేల రుణం సబ్సిడీతో అందించేందుకు 2024-25 సంవత్సరానికి కామారెడ్డి జిల్లాకు 28 యూనిట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఫిబ్రవరి 2 నుండి 12 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇది అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## త్రాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలి

### - డిఆర్డిఓ పిడి సురేందర్

**సూర్య,లింగంపేట్**

మండలంలోని వివిధ గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు డిఆర్డిఓ పిడి సురేందర్ ఆదేశించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.రానున్న వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు.గ్రామాల్లో, తండాలలో నీటి సమస్య ఎక్కడుందో ముందే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సురేందర్,ఎంపీడీవో నరేష్,ఎంపీఓ మలహరి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ బాధితునికి అప్పగింత

**సూర్య బాల్కొండ**





బాల్కొండ గ్రామానికి చెందిన చల్లగరిగే రచిత్ అనే వ్యక్తి యొక్క ఐఫోన్ 11 మొబైల్ : 24.01. 2025 నాడు వన్నెల్ ఎక్స్ రోడ్ దగ్గరలో పడిపోయింది అని బాల్కొండ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వగా అట్టి మొబైల్ ని CEIR అప్లికేషన్ ద్వారా ట్రాక్ చేసి బాధితునికి హెడ్‌ఈ కానిస్టేబుల్లో వాసుదేవ్ బాధితునికి ఫోన్ అప్పచెప్పనైనది అని తెలిపారు

## తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

**సూర్య రెంజల్**





రాబోయే వేసవికాలంలో త్రాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ సూచించారు. శుక్రవారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే వేసవి కలంలో గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకై ప్రణాళికను మరియు సమస్య ఉన్నటువంటి వాటిని గుర్తించాలన్నారు. ముఖ్యంగా బోరు మోటర్లు, పైప్ లైన్ లీకేజీ లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గ్రామంలోని వార్డులలో తిరిగి, పంచాయతీ బోర్లు ఉన్నచోట పరిశీలించి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో సూపరింటెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలి

**సూర్య రెంజల్**



అంగన్వాడీలోని చిన్నారుల బరువు కొలతలను ఎప్పట కప్పుడు రికార్డులు నమోదు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య సూచించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని కందకుర్తి లో సెక్టర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. అంగన్వాడీలోని చిన్నారుల బరువు కొలతలను సంబంధించిన వాటిని రికార్డులలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, గర్భిణీ బాలింతలకు అందించే పోషకాహారాల పదార్థాల యొక్క వాటిని కూడా రికార్డులో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. యాప్ లో కూడా అంగన్వాడి కేంద్రానికి చెందిన వివరాలను నమోదు చేస్తూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండలం చౌట్పల్లి గ్రామానికి చెందిన సురేఖకు కు రెండవ కాన్పు ఇంటి దగ్గర పురిటినొప్పులు ఎక్కువ అవడంతో కుటుంబ సభ్యులు 108 ఫోన్ చేసి సమాచారం అందించడంతో, కమ్మర్ పల్లి 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స చేస్తూ జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూన్న మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువ అవ్వడంతో 108 సిబ్బంది %జుమీ% సుంకరి.విజయ్ కుమార్, పైలట్.శ్రీనివాస్ లు,%జు=జ్రూ% వైద్యుల సలహాల ప్రకారం అక్కడే అంబులెన్స్ లోనే ప్రవసం చేయడంతో ఆడ బిడ్డ జన్మించింది,అనంతరం మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.తల్లి,శిశువు ఆరోగ్యంగా ఉండడంతో అంబులెన్స్ లో ప్రసవం చేసిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు ,ఆసుపత్రి వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించడం జరిగింది..